# తృష్ణ జనిత ఉష్ణం

సరిపల్లె సూర్య నారాయణ

---

వరుణుని కారుణ్య మరుదైన మరుభూమి

నరుణుని దారుణ కిరణ శిఖలు

హరితము కొరవడి యొరిగిధరణిపయి

పొగులు తరువులె రగులు చితులు

పవనుడు తోడురా పవక: ఫలహార

హవనసామగ్రులా యడవి దరులు

నిరతము పారక బురదల యేరులై

నావిరై యిగురు మహానదములు

"యెల్నినో" పిడికిలి నిరికియీ యగచాట్లు

దూషిత ప్రకృతి నిరసన మట్లు

నరుని తృష్ణ తీర్చ ధరకుయూష్ణంబులు

ఆశకవధులె యిల కౌషధములు

ఇంతవరకు పాఠకుల తీర్పు: మీమాట ఒక్క మాటలో....

Copyright © 2008 SiliconAndhra. All Rights Reserved.
సర్వ హక్కులూ సిలికానాంధ్ర సంస్థకు మరియు ఆయా రచయితలకు మాత్రమే.